# ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** 'ఫెడరేషన్ (సమాఖ్య)' లాటిన్ పదమైన 'ఫీడస్' నుంచి వచ్చింది. అయితే దాని అర్థం ఏమిటి?

1) ఒడంబడిక 2) సంఘం 3) అధికార విభజన 4) అన్నీ

**2.** కిందివాటిలో వేటికి రాజ్యాంగం హామీ ఇస్తుంది?

1) ప్రాథమిక హక్కులు 2) ప్రాథమిక విధులు 3) ఆదేశిక సూత్రాలు 4) ఏదీకాదు

**3.** కిందివాటిలో భారత రాజ్యాంగ లక్షణం కానిది ఏది?

1) న్యాయవ్యవస్థకు స్వేచ్ఛ 2) న్యాయవ్యవస్థ ఆధిపత్యం

3) అధికారాల ఏర్పాటు 4) అధికారాల విభజన

**4.** బాంబే మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలుగా ఏ సంవత్సరంలో విడిపోయింది?

1) 1960 2) 1962 3) 1972 4) 1959

**5.** మండల ప్రజాపరిషత్ బిల్లును ఆంధ్రప్రదేశ్ ఎప్పుడు ఆమోదించింది?

1) 1980 2) 1986 3) 1991 4) 1993

**6.** రాష్ట్రపతి పాలనలో ఉన్న రాష్ట్రానికి బడ్జెట్‌ను ఎవరు ఆమోదిస్తారు?

1) గవర్నర్ 2) పార్లమెంట్ 3) కేంద్రమంత్రి మండలి 4) రాష్ట్రపతి

**7.** గవర్నర్ నియామకపు పద్ధతిని ఏ రాజ్యాంగం నుంచి సంగ్రహించారు?

1) అమెరికా 2) బ్రిటన్ 3) కెనడా 4) ఐర్లాండ్

**8.** నిర్బంధ నివారక చట్టంగా పేర్కొనే అధికరణం ఏది?

1) 19 2) 20 3) 21 4) 22

**9.** భారతదేశంలో మొదటి మున్సిపాలిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1684 2) 1685 3) 1686 4) 1687

**10.** మహిళలకు పంచాయతీల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?

1) మధ్యప్రదేశ్ 2) ఆంధ్రప్రదేశ్ 3) బిహార్ 4) రాజస్థాన్

**11.** రాజ్యాంగ పరిషత్‌లో ఆంధ్రాప్రాంతానికి ఎవరు ప్రాతినిధ్యం వహించారు?

1) అరుణా ఆసఫ్ ఆలీ 2) పద్మజా నాయుడు

3) సరోజినీ నాయుడు 4) దుర్గాభాయ్ దేశ్‌ముఖ్

**12.** 'రాజ్యాంగ న్యాయం' గ్రంథ రచయిత ఎవరు?

1) కె.సి. వేర్ 2) ఎ.వి. డైసీ 3) కార్ల్‌మార్క్స్ 4) స్టాలిన్

**13.** దేశంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం (PIL) ని అభివృద్ధి చేసిన న్యాయమూర్తి ఎవరు?

1) హిదయతుల్లా 2) కె.జి. బాలక్రిష్ణన్ 3) పి.ఎస్. భగవతి 4) వై.వి. చంద్రచూడ్

**14.** కేబినెట్ అనే పదాన్ని రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌లో పొందుపరిచారు?

1) 74 2) 352 3) 356 4) 110

**15.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తి హక్కును తొలగించారు?

1) 42 2) 40 3) 44 4) 43

**16.** భారత విదేశీ సర్వీసు అనేది

1) అఖిల భారత సర్వీసు 2) కేంద్ర సర్వీసు 3) రాష్ట్ర సర్వీసు 4) స్థానిక సర్వీసు

**17.** భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన తొలి తెలుగువారు ఎవరు?

1) పి. సీతారామయ్య 2) పి. ఆనందాచార్యులు
3) టంగుటూరి ప్రకాశం 4) నీలం సంజీవరెడ్డి

**18.** రాష్ట్రపతి ఏ నిబంధన ప్రకారం ఆర్డినెన్స్ జారీ చేస్తారు?

1) 123వ 2) 220వ 3) 320వ 4) 125వ

**19.** ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలను ఏ సంవత్సరం వరకు పెంచకూడదని నిర్ణయించారు?

1) 2016 2) 2026 3) 2036 4) 2006

**20.** మేఘాలయ, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలకు ఏ షెడ్యూల్ వర్తిస్తుంది?

1) 7వ 2) 6వ 3) 8వ 4) 9వ

**21.** రైత్వారీ విధానాన్ని ఎవరు ప్రవేశపెట్టారు?

1) రీడ్ 2) విలియం బెంటింక్ 3) కారన్ వాలీస్ 4) జాన్‌షోర్

**22.** సహకార సంఘం ఉద్యమ నిర్మాతగా ఎవరిని పిలుస్తారు?

1) కె.సి. బాపూజీ 2) రామచంద్ర రావు
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య 4) జవహర్‌లాల్ నెహ్రూ

**23.** 4వ ప్రణాళికా సంఘం అధ్యక్షుడు ఎవరు?

1) రాజీవ్ గాంధీ 2) మొరార్జీ దేశాయ్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) ఇందిరా గాంధీ

**24.** ప్రభుత్వ రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన పారిశ్రామిక తీర్మానం

1) పారిశ్రామిక తీర్మానం – 1948 2) పారిశ్రామిక తీర్మానం – 1956
3) పారిశ్రామిక తీర్మానం – 1977 4) పారిశ్రామిక తీర్మానం – 1981

**25.** కిందివాటిలో జలవిద్యుత్ ప్రాజెక్టు ఏది?

1) శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు 2) శ్రీరాంసాగర్ జలవిద్యుత్ ప్రాజెక్టు
3) సుంకేసుల జలవిద్యుత్ కేంద్రం 4) కుంతల జలవిద్యుత్ కేంద్రం

**26.** కిందివాటిలో భూసంస్కరణల్లో లేని అంశాన్ని గుర్తించండి?

1) మధ్యవర్తుల తొలగింపు 2) కౌలుదారీ చట్టాలు
3) కౌలు భద్రత, కౌలు పరిమాణం 4) నీటి పారుదల

**27.** కింది సిరీస్‌లో ఎన్ని 7లకు ముందు '9', తరువాత '6'లు ఉన్నాయి?

7 8 9 7 6 5 3 4 2 8 9 7 2 4 5 9 2 9 7 6 4 7

1) 2 2) 3 3) 4 4) 5

www.eenadupratibha.net

**28.**




1) 1    2) 2    3) 3    4) 4

**29.**




1) 75    2) 26    3) 25    4) 9

**30.** 1, 2, 6, 24, .....? తరువాత వచ్చే సంఖ్య ఏది?

1) 60    2) 95    3) 120    4) 150

**31.** 885, 870, 855, 840, ....... తరువాత వచ్చే సంఖ్యను గుర్తించండి.

1) 835    2) 855    3) 825    4) 815

**32.** కార్తీక్ స్థానం పాసైన వారిలో పై నుంచి 13, కింది నుంచి 26 కాగా  తరగతిలో ఆరుగురు ఫెయిల్ అయ్యారు. అయితే మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత?

1) 38    2) 32    3) 44    4) 50

**33.** వర్ణమాల అక్షరాల వరుస క్రమం మారితే అక్షర క్రమంలో సాధారణంగా ఏ అక్షరానికి దాని పక్కనే వచ్చే అక్షరమేది?

1) M    2) N    3) O    4) P

**34.** ఆరెంజ్‌ను 'వెన్న', వెన్నను 'సబ్బు', సబ్బును 'ఇంకు', ఇంకును 'తేనె', తేనెను ఆరెంజ్ అని అంటే దుస్తులను ఉతకడానికి కిందివాటిలో దేన్ని ఉపయోగిస్తారు?

1) తేనె    2) వెన్న    3) ఆరెంజ్    4) ఇంకు

**35.** కోడ్ భాషలో 24685 ను 33776 గా రాస్తే 35791ను ఏ విధంగా రాస్తారు?

1) 44826    2) 44882    3) 46682    4) 44682

**36.** SUMMERను RUNNER గా కోడ్ చేస్తే WINNER ను ఏ విధంగా కోడ్ చేస్తారు?

1) SUITER    2) VIOOER    3) WALKER    4) SUFFER

**37.** 1990, డిసెంబరు 3 ఆదివారమైతే, 1991, జనవరి 3 ఏ వారమవుతుంది?

1) మంగళవారం    2) బుధవారం    3) గురువారం    4) శుక్రవారం

**38.** అశోక్ తూర్పు వైపుకి 4 కి.మీ. నడిచి, తిరిగి ఎడమ వైపుకి 3 కి.మీ. నడిచాడు. అయితే అతడు బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఉన్నాడు?

1) 5 కి.మీ.    2) 7 కి.మీ.    3) 12 కి.మీ.    4) 1 కి.మీ.

www.eenadupratibha.net

**39.** రాహుల్ తల్లి సీత తండ్రికి ఏకైక కూతురు. అయితే సీత భర్త రాహుల్‌కు ఏమవుతాడు?

1) మామ లేదా బాబాయి  2) తండ్రి  3) తాత  4) సోదరుడు

**40.** కిందివాటిలో భిన్నమైన దాన్ని గుర్తించండి.

1) పైనాపిల్  2) ఆరెంజ్  3) నిమ్మ  4) అరటి పండు

**41.** BYVE : GTQJ : : CXUF : ……… ?

1) HSQJ  2) IROL  3) HSPK  4) GTRI

**(42 – 46):** గ్రాఫ్ చిత్రం ద్వారా ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




I – ప్రభుత్వ రంగంలో ఉద్యోగులు

II – ప్రైవేటు రంగంలో ఉద్యోగులు

III – బహుళ కంపెనీ రంగంలో ఉద్యోగులు

IV – స్వతంత్ర ఉద్యోగులు

V – నిరుద్యోగులు

**42.** ఉద్యోగం చేస్తున్న వారిలో స్వతంత్ర ఉద్యోగుల శాతం ఎంత?

1) $5\frac{5}{19}$  2) $19\frac{1}{5}$  3) 20  4) 5

**43.** బహుళ కంపెనీ రంగంలో ఉద్యోగుల సంఖ్య

1) 9000  2) 32000  3) 19000  4) 27000

**44.** ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పని చేస్తున్న ఉద్యోగుల సంఖ్య

1) 36000  2) 45000  3) 27000  4) 16200

**45.** నిరుద్యోగుల సంఖ్య ఎంత?

1) 1800  2) 3000  3) 12000  4) 9000

**46.** పట్టణంలో మొత్తం జనాభా 2.5 లక్షలు. అయితే ప్రైవేటు రంగంలో పని చేస్తున్న ఉద్యోగుల శాతం ఎంత?

1) 30  2) $7\frac{1}{5}$  3) $11\frac{2}{5}$  4) $15\frac{1}{2}$

**47.** కిందివాటిలో దేన్ని మార్ష్ వాయువుగా పిలుస్తారు?

1) మీథేన్  2) ఈథేన్  3) ఇథిలీన్  4) ఎసిటలీన్

**48.** కిందివాటిలో ద్రవస్థితిలో ఉండే మూలకాల జంటను గుర్తించండి.

1) బ్రోమిన్, పాదరసం  2) అయోడిన్, పాదరసం

3) బ్రోమిన్, క్లోరిన్  4) క్లోరిన్, అయోడిన్

**49.** కిందివాటిలో రిఫ్రిజిరేటర్‌లో దేన్ని ఉపయోగిస్తారు?

1) ఈథేన్  2) హైడ్రోజన్  3) టోలిన్  4) అమ్మోనియా

**50.** థైరాయిడ్ గ్రంథి పనితీరును గుర్తించేందుకు ఉపయోగపడే రేడియోధార్మిక ఐసోటోప్ ఏది?

1) అయోడిన్ – 131  2) ఆర్సెనిక్ – 74  3) ప్లుటోనియం – 239  4) యురేనియం – 235

www.eenadupratibha.net

51. ఉష్ణమోచక చర్యకు ఉదాహరణ

1) కిరణజన్య సంయోగ క్రియ

2) శ్వాసక్రియ

3) నీటి విద్యుత్ విశ్లేషణ

4) సున్నపు రాయిని క్విక్‌లైమ్‌గా విఘటనం చెందించడం

52. ఆటో మొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేకులు వేసే విధానం కిందివాటిలో దేనికి సంబంధించింది?

1) పాస్కల్ సూత్రం 2) బెర్నౌలీ నియమం 3) ఆర్కిమెడిస్ సూత్రం 4) టారిసెల్లి సిద్ధాంతం

53. విద్యుత్ బల్బు ఫిలమెంటును దేంతో తయారు చేస్తారు?

1) రాగి 2) ఇనుము 3) సీసం 4) టంగ్‌స్టన్

54. వేడి నీటి కంటే ఆవిరి ఎక్కువ ప్రమాదం. ఎందుకు?

1) ఆవిరి శరీర రంధ్రాల్లో నుంచి లోనికి వెళుతుంది. 2) ఆవిరికి గుప్తోష్ణం ఎక్కువ.

3) ఆవిరికి విశిష్టోష్ణం ఎక్కువ. 4) నీటి కంటే ఆవిరి తేలికైంది.

55. మూసి ఉన్న గదిలోని రిఫ్రిజిరేటర్ తలుపులను తెరిస్తే గది ఉష్ణోగ్రత

1) తగ్గుతుంది 2) పెరుగుతుంది

3) మారదు 4) సున్నా డిగ్రీలకు చేరుకుంటుంది

56. నీటి బిందువులు గోళాకారంగా ఉండటానికి కారణం ఏమిటి?

1) తలతన్యత 2) వాతావరణ పీడనం

3) భూమి గురుత్వాకర్షణ శక్తి 4) స్నిగ్ధత

57. కిందివాటిలో దేన్ని ఉపయోగించి రక్తంలో చక్కెర స్థాయిని సాధారణ స్థాయికి తెచ్చి మధుమేహాన్ని నివారించవచ్చు?

1) ధనియాలు 2) ఆవాలు 3) కుమిన్ విత్తనాలు 4) మెంతులు

58. ఆక్టోపస్ అనేది ఒక.....

1) ఆర్థ్రోపోడా 2) ఎఖైనోడెర్మేటా 3) హెమీ కార్డేటా 4) మొలస్కా

59. మూత్ర పిండాలపై ఉండే వినాళగ్రంథి ఏది?

1) ఎడ్రినల్ గ్రంథి 2) థైరాయిడ్ గ్రంథి 3) అధివృక్క గ్రంథి 4) పీయూష గ్రంథి

60. రొయ్యల పెంపకాన్ని ఏమంటారు?

1) ఆక్వా కల్చర్ 2) ఫిషి కల్చర్ 3) ప్రింప్ కల్చర్ 4) సెరి కల్చర్

61. వానపాము శరీరంలోని హృదయాల సంఖ్య

1) 4 – 8 జతలు 2) 2 – 4 జతలు 3) 8 జతలు 4) 4 జతలు

62. మానవ శరీరంలో అతి చిన్న ఎముక ఏ భాగంలో ఉంటుంది?

1) చెవి 2) ముక్కు 3) మణికట్టు 4) ఏదీకాదు

63. కింది జంతువుల గర్భావధి కాలాలకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) కోతి – 300 రోజులు 2) ఏనుగు – 600 రోజులు

3) ఆవు – 280 రోజులు 4) పంది – 68 రోజులు

**64.** కిందివాటిని జతపరచండి.

A) రెక్కలు లేని కీటకం — i) కివి

B) ఎగరలేని పక్షి — ii) సిల్వర్ ఫిష్

C) కాళ్లులేని సరీసృపం — iii) తాబేలు

D) ఊపిరితిత్తులు లేని జంతువు — iv) పాము

v) చేప

1) A-i, B-iii, C-ii, D-v  2) A-ii, B-i, C-iii, D-iv

3) A-iii, B-i, C-iv, D-ii  4) A-ii, B-i, C-iv, D-v

**65.** కిందివాటిలో ఏ వ్యాధి ఆవు పాల వల్ల వస్తుంది?

1) డిఫ్తీరియా  2) టైఫాయిడ్  3) మశూచి  4) ఏదీకాదు

**66.** కింద ఇచ్చిన రక్తపీడనాల్లో సాధారణ రక్తపీడనం

1) $\frac{80}{120}$  2) $\frac{120}{90}$  3) $\frac{130}{80}$  4) $\frac{120}{80}$

**67.** ఆంధ్రప్రదేశ్‌లో ఉప్పు సత్యాగ్రహ అమలును పర్యవేక్షించేది ఎవరు?

1) త్రిపురనేని రామస్వామి చౌదరి  2) కొండా వెంకటప్పయ్య

3) మద్దూరి అన్నపూర్ణయ్య  4) టంగుటూరి ప్రకాశం

**68.** 1915లో మూడో ఆంధ్రమహాసభ ఎక్కడ జరిగింది?

1) కాకినాడ  2) విశాఖపట్నం  3) నెల్లూరు  4) రాజమండ్రి

**69.** విజ్ఞాన చంద్రిక మండలిని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1904  2) 1905  3) 1906  4) 1907

**70.** కిందివాటిలో ఏ నిర్మాణాన్ని ప్రపంచ ప్రసిద్ధి చెందిన 'తాజ్‌మహల్' కు మాతృక నమూనా అని చెబుతుంటారు?

1) ఖలే-కున్-మసీదు  2) పురానాఖిల్లా  3) ఇతిముద్దేలా  4) జోద్‌బాయి మహల్

**71.** భారతీయ శాసన సభ సభ్యులకు బడ్జెట్ గురించి చర్చించే అవకాశాన్ని కల్పిస్తున్న చట్టం

1) 1909 శాసన సభల చట్టం  2) 1892 శాసన సభల చట్టం

3) 1958 శాసన సభల చట్టం  4) 1861 శాసన సభల చట్టం

**72.** ఏ సంఘం సూచనల మేరకు 1925లో సివిల్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పరిచారు?

1) స్ట్రాచీ కమిషన్  2) హంటర్ కమిషన్  3) లీ కమిషన్  4) బట్లర్ కమిషన్

**73.** 'ముత్యాల సరాలు' అనే ప్రసిద్ధ గ్రంథాన్ని ఎవరు రచించారు?

1) రఘుపతి వెంకటరత్నం నాయుడు  2) కొమర్రాజు లక్ష్మణ రావు

3) గురజాడ అప్పారావు  4) కందుకూరి వీరేశలింగం

**74.** తళ్లికోట యుద్ధంలో పరాజితులైన విజయనగర రాజు ఎవరు?

1) రామరాయలు  2) తిరుమల రాయలు

3) రెండో వెంకట రాయలు  4) మూడో శ్రీరంగ రాయలు

**75.** 'పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా' గ్రంథ రచయిత ఎవరు?

1) దాదాభాయ్ నౌరోజీ 2) గోపాలకృష్ణ గోఖలే
3) మహాత్మా గాంధీ 4) చిత్తరంజన్ దాస్

**76.** భారతదేశ విభజనను డిమాండ్ చేస్తూ 'ముస్లిం లీగ్' ఎప్పుడు తీర్మానం చేసింది?

1) 1939 2) 1940 3) 1941 4) 1942

**77.** ఆధునిక భారతదేశంలో మొదటి వార్తాపత్రిక ఏది?

1) బెంగాల్ గెజిట్ 2) వంగమాత
3) బాంబే టైమ్స్ 4) అమృత బజార్ పత్రిక

**78.** ఆంధ్రదేశంలో శాతవాహనుల కాలం నాటి బౌద్ధక్షేత్రాలు ఏవి?

1) అమరావతి 2) జగ్గయ్యపేట 3) నాగార్జునకొండ 4) అన్నీ

**79.** ప్రాంతీయ వార్తాపత్రికలపై ఆంక్షలు ఎత్తివేసిన గవర్నర్ జనరల్ ఎవరు?

1) లార్డ్ అక్‌లాండ్ 2) లార్డ్ ఎలెన్‌బర్ 3) లార్డ్ కానింగ్ 4) చార్లెస్ మెట్‌కాఫ్

**80.** 1857 తిరుగుబాటుకు కాన్పూర్ నుంచి ఎవరు నాయకత్వం వహించారు?

1) హజరాత్ మహల్ 2) ఖాన్ బహదూర్ ఖాన్
3) నానా సాహెబ్ 4) కున్వర్ సింగ్

**81.** సానియా మీర్జా ఆత్మకథ 'ఏస్ అగెనెస్ట్ యాడ్స్'ను ఇటీవల ఆవిష్కరించిన ప్రముఖ వ్యక్తి ఎవరు?

1) అమితాబ్ బచ్చన్ 2) సల్మాన్ ఖాన్ 3) షారుక్ ఖాన్ 4) అమీర్ ఖాన్

**82.** 2016లో సంభవించిన 'రోను' తుపాను ఏ ప్రాంతంలో తీరాన్ని దాటింది?

1) చిట్టగాంగ్ 2) ఢాకా 3) మీర్పూర్ 4) ఖాన్‌పూర్

**83.** ప్రపంచంలో మొదటిసారిగా హాలోగ్రాఫిక్ ప్లేట్లతో ఉండే మొబైల్ ఫోన్‌ను ఏ దేశ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు?

1) అమెరికా 2) కెనడా 3) ఆస్ట్రేలియా 4) న్యూజిలాండ్

**84.** ప్రపంచంలో మిలీనియం టెక్నాలజీ పురస్కారాన్ని పొందిన మొదటి మహిళ ఎవరు?

1) ఫ్రాన్సిస్ అర్నాల్డ్ 2) మేరియా గోపర్ట్ 3) జేమ్స్ ఎరిక్‌సన్ 4) మేరిక్యూరి

**85.** ఓటర్లలో అవగాహనను పెంపొందించడానికి 'మేఘదూత్' పేరుతో పోస్టుకార్డులను ఏ ప్రాంతంలో ప్రవేశపెట్టారు?

1) పశ్చిమ్ బంగ 2) అసోం 3) తమిళనాడు 4) పుదుచ్చేరి

**86.** 'నాగార్జున ఫెర్టిలైజర్స్' ఎరువుల కర్మాగారం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఉంది?

1) రాజమహేంద్రవరం 2) కాకినాడ 3) విజయవాడ 4) విశాఖపట్నం

**87.** సిగరెట్ పొగలో ఉండే రేడియోధార్మిక మూలకం ఏది?

1) రేడియం 2) థోరియం 3) కాలిఫోర్నియం 4) పొలోనియం

**88.** దేశంలోనే అత్యంత అరుదైన బ్రహ్మ దేవాలయం గుంటూరు జిల్లాలో ఎక్కడ ఉంది?

1) రేపల్లె 2) పొన్నూరు 3) చేబ్రోలు 4) బాపట్ల

**89.** భారతదేశంలో వ్యవసాయంపై ఆధారపడే జనాభా శాతం

1) 20 2) 35 3) 60 4) 70

www.eenadupratibha.net

**90.** AGMARK అనేది దేనికి సంబంధించిన ధ్రువీకరణ?

1) నాణ్యత 2) ధర 3) బరువు 4) ప్యాకేజింగ్

**91.** కిందివాటిలో నగదు సంబంధితం కాని ఖర్చు ఏది?

1) తరుగుదల 2) జీతాల చెల్లింపు 3) అద్దె చెల్లింపు 4) రవాణా ఛార్జీలు

**92.** 'నాబార్డ్'ను ఏ కమిటీ సూచనల మేరకు స్థాపించారు?

1) నరసింహన్ కమిటీ 2) శివరామన్ కమిటీ

3) ప్రజాపద్దుల కమిటీ 4) రంగరాజన్ కమిటీ

**93.** ప్రజా పంపిణీ కోసం ఉత్పత్తి దారుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసే ధరను ఏమంటారు?

1) మార్కెట్ ధర 2) సేకరణ ధర 3) ఇష్యూ ధర 4) పరిమితి ధర

**94.** శ్వేత విప్లవం అంటే

1) అధిక వ్యవసాయ ఉత్పత్తులు 2) అధిక పారిశ్రామిక ఉత్పత్తి

3) అధిక పాల ఉత్పత్తి 4) అధిక ఖనిజ ఉత్పత్తి

**95.** సరకు అగ్ని ప్రమాదానికి గురైనప్పుడు ఏ ఖాతాకు క్రెడిట్ చేస్తారు?

1) కొనుగోలు ఖాతా 2) అమ్మకాల ఖాతా

3) అగ్ని ప్రమాదానికి గురైన సరకు ఖాతా 4) ఏదీకాదు

**96.** వ్యాపారంలో అప్పులు లేనప్పుడు ఆస్తులు దేనికి సమానం?

1) మూలధనం 2) అప్పులు 3) వాటాలు 4) డిబెంచర్లు

**97.** రాష్ట్ర ప్రభుత్వం వ్యయాన్ని ఎన్ని అంచెలుగా విభజించింది?

1) 4 2) 5 3) 7 4) 2

**98.** మేజర్ హెడ్‌లోని అంకె '4' లేదా '5' అయితే అది దేన్ని సూచిస్తుంది?

1) క్యాపిటల్ వ్యయం 2) అడ్వాన్సులు 3) అప్పులు 4) పథకాలు

**99.** గ్రామపంచాయతీ ఆదాయంలో అధిక భాగాన్ని దేనికి ఖర్చు చేస్తారు?

1) సిబ్బంది వేతనాలు 2) పారిశుద్ధ్యం 3) నీటి సరఫరా 4) వీధి దీపాలు

**100.** భారతీయ మహిళా బ్యాంకు తొలి ఛైర్‌పర్సన్ ఎవరు?

1) ఉషా అనంత సుబ్రమణ్యన్ 2) ఉషా భట్టాచార్య

3) ప్రదీప్ చౌదరి 4) ఏదీకాదు

**101.** 'DWCRA'ను ఏ పథకానికి అనుబంధంగా ప్రారంభించారు?

1) IRDP 2) NREP 3) DPAP 4) DRDA

**102.** విశాఖ Vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసు, 1997 దేనికి సంబంధించింది?

1) గృహహింస 2) వరకట్నం

3) పవిత్రదేశాల్లో లైంగిక వేధింపులు 4) అన్నీ

**103.** అంతర్జాతీయ మహిళా దశాబ్దం

1) 1976 – 85 2) 1985 – 1995 3) 1999 – 2008 4) 2005 – 2015

**104.** సాధికారత అంటే

1) స్వయం నిర్ణయాధికారం 2) అధికార దత్తత

3) అధికార బదలాయింపు 4) అన్నీ

**105.** భారతదేశంలో స్వయం సహాయక గ్రూపుల చొరవ ఏ రాష్ట్రంలో ప్రారంభమైంది?

1) రాజస్థాన్ 2) గుజరాత్ 3) ఆంధ్రప్రదేశ్ 4) ఉత్తర్‌ప్రదేశ్

**106.** సమాజ ఆధారిత సంస్థల ఉనికి ఏ దేశంలో ప్రారంభమైంది?

1) ఇంగ్లండ్ 2) అమెరికా 3) కెనడా 4) నెదర్లాండ్స్

**107.** ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ ముద్రించే మాసపత్రిక ఏది?

1) సహకార సమాచారం 2) రైతు సహకారం

3) మీ సహకార సేవ 4) సహకార దర్పణం

**108.** 2015 – 16లో ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ పరపతి అధికంగా పంపిణీ అయిన జిల్లా ఏది?

1) పశ్చిమ గోదావరి 2) గుంటూరు 3) తూర్పు గోదావరి 4) శ్రీకాకుళం

**109.** 2015 – 16లో రుణ విముక్తి పథకం ద్వారా అర్హత పొందిన రైతులు అధికంగా ఉన్న జిల్లా ఏది?

1) పశ్చిమ గోదావరి 2) కడప 3) గుంటూరు 4) తూర్పు గోదావరి

**110.** కిసాన్ కాల్ సెంటర్ టోల్‌ఫ్రీ నంబర్ ఏది?

1) 1551 2) 1661 3) 1010 4) 1110

**111.** పూలపంటల సాగులో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఎన్నో స్థానంలో ఉంది?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**112.** ఆంధ్రప్రదేశ్ సహకార నూనెగింజల ఉత్పత్తిదారుల సమాఖ్య ఎప్పుడు ఏర్పాటైంది?

1) 1980 2) 1982 3) 1985 4) 1987

**113.** పొలంబడి పథకంలోని ముఖ్య అంశాలేవి?

1) సమీకృత పంటల నిర్వహణ

2) తగిన మోతాదులో ఎరువులు, క్రిమిసంహారకాలు వాడే పద్ధతులను తెలియజేయడం.

3) నిరంతరం క్షేత్ర సర్వేలు నిర్వహించడం

4) అన్నీ

**114.** ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రనేలల శాతం ఎంత?

1) 66 2) 25 3) 10 4) 46

**115.** ఆంధ్రప్రదేశ్‌లో సూక్ష్మ, చిన్న తరహా పారిశ్రామిక సంస్థలు అత్యధికంగా ఉన్న జిల్లా?

1) గుంటూరు 2) నెల్లూరు 3) విశాఖపట్నం 4) ప్రకాశం

**116.** ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌ను ఎప్పుడు స్థాపించారు?

1) 1969 2) 1973 3) 1959 4) 1979

**117.** భూసంస్కరణల అమల్లో వైఫల్యానికి కారణాలను విశ్లేషించడానికి ప్రణాళికా సంఘం ఎవరి నేతృత్వంలో పరిశోధన జరిపింది?

1) కోనేరు రంగారావు 2) దంత్‌వాలా 3) కుమారప్ప 4) దండేకర్

**118.** సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో మొదటి విడత భూపంపిణీ ఎప్పుడు జరిగింది?

1) 2004, నవంబరు 26
2) 2005, నవంబరు 26
3) 2005, జనవరి 26
4) 2004, జనవరి 26

**119.** రైత్వారీ విధానంలో భూమిశిస్తు?

A) మాగాణి భూములకు 50 శాతం
B) మెట్ట భూములకు 35 శాతం

1) A, B రెండూ సరైనవి
2) A సరైంది, B సరైంది కాదు.
3) A సరైంది కాదు, B సరైంది.
4) A, B రెండూ సరికాదు.

**120.** కిందివాటిలో పేదరికపు గీత (దారిద్ర్య రేఖ) దిగువన ఉన్న వారికి జారీ చేసే కార్డు

1) గులాబీ కార్డు
2) తెల్ల కార్డు
3) ఆకుపచ్చ కార్డు
4) అన్నీ

**121.** కింది వారిలో ఆహార భద్రత ఎవరికి వర్తిస్తుంది?

1) గ్రామీణ ప్రాంతాలకు 75 శాతం
2) పట్టణ ప్రాంతాలకు 50 శాతం
3) దేశ ప్రజలందరికీ
4) 1, 2

**122.** ఆహార భద్రత బిల్లును లోక్‌సభ ఎప్పుడు ఆమోదించింది?

1) 2013, ఆగస్టు 27
2) 2013, నవంబరు 27
3) 2013, డిసెంబరు 27
4) ఏదీకాదు

**123.** భారతీయ మహిళా బ్యాంకు నినాదం

1) ఎంపవరింగ్ ఉమెన్
2) ఎంపీరియం
3) ఎంపవరింగ్ ఉమెన్, ఎంపవరింగ్ ఇండియా
4) ఏదీకాదు

**124.** ఆహార భద్రతకు సంబంధించి విధి విధానాలను పరిశీలించేందుకు ఎవరి అధ్యక్షతన కమిటీని నియమించారు?

1) డాక్టర్ సి. రంగరాజన్
2) మాంటెక్‌సింగ్ అహ్లువాలియా
3) విజయ్ కేల్కర్
4) వై.వి. రెడ్డి

**125.** పంచాయతీ పరిపాలనలో వచ్చే ఆరోపణలపై విచారణ చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇచ్చేది ఎవరు?

1) డివిజన్ పంచాయతీ అధికారి
2) జిల్లా పంచాయతీ అధికారి
3) విస్తరణ అధికారి
4) రెవెన్యూ అధికారి

**126.** భూసంస్కరణలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ

1) 1వ
2) 17వ
3) 25వ
4) అన్నీ

**127.** సహకార పరిమితి సంస్థలకు ఆర్థిక సహాయం అందించేది

1) NABARD
2) NAFED
3) RBI
4) APCOB

**128.** కౌమార దశలో ఉన్న బాలికల సమగ్ర వికాసానికి సంబంధించిన పథకం ఏది?

1) సబల
2) ఉడాన్
3) ఉజ్వల
4) ఉజాలా

**129.** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెజిటెబుల్ రిసెర్చ్ ఏ నగరంలో ఉంది?

1) తిరువనంతపురం
2) పుణె
3) వారణాసి
4) జబల్‌పూర్

**130.** 2016 అంతర్జాతీయ మానవతా సదస్సు ఏ దేశంలో జరిగింది?
1) భారత్ 2) టర్కీ 3) నేపాల్ 4) చైనా

**131.** కల్తీ కల్లులో నురగ ఎక్కువ రావడానికి దేన్ని కలుపుతారు?
1) సిలికాజెల్ 2) సెలీనియం డయాక్సైడ్
3) ఎసిటిక్ ఎన్‌హైడ్రైడ్ 4) క్లోరో హైడ్రేట్

**132.** రోమాలను సరిచేయడానికి బ్యూటీ పార్లర్‌లో వినియోగించే మూలకం
1) క్లోరిన్ 2) బంగారం 3) అల్యూమినియం 4) సల్ఫర్

**133.** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛైర్మన్ పదవికి రాజీనామా చేసింది ఎవరు?
1) ఎన్. శ్రీనివాసన్ 2) శశాంక్ మనోహర్
3) సురేశ్ కల్మాడీ 4) డేవ్ రిచర్డ్ సన్

**134.** భారత దేశంలోని బ్యాంకింగ్ రంగంలో సాఫ్ట్‌వేర్ రోబోటిక్స్ అనే పవర్ బ్యాంకింగ్ ఆపరేషన్స్‌ను ప్రారంభించిన బ్యాంక్ ఏది?
1) హెచ్‌డీఎఫ్‌సీ 2) ఐసీఐసీఐ 3) ఐడీబీఐ 4) సిటీ బ్యాంక్

**135.** 2016లో విడుదల చేసిన సంతోష సూచీలో అగ్రస్థానంలో ఉన్న దేశం ఏది?
1) స్వీడన్ 2) నార్వే 3) డెన్మార్క్ 4) భారతదేశం

**136.** ఆంధ్రప్రదేశ్‌తో తక్కువ సరిహద్దు కలిగి ఉన్న రాష్ట్రం ఏది?
1) చత్తీస్‌గఢ్ 2) తమిళనాడు 3) ఒడిశా 4) ఏదీకాదు

**137.** 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరించిన అనంతరం మొదటగా ఏర్పడిన జిల్లా ఏది?
1) విజయనగరం 2) ప్రకాశం 3) పశ్చిమగోదావరి 4) కృష్ణా

**138.** 2016లో ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు చోట్ల ఐటీ టవర్లను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. అయితే కింది వాటిలో ఏ ప్రదేశం ఈ జాబితాలో లేదు?
1) విశాఖపట్నం 2) తిరుపతి 3) విజయవాడ 4) అమరావతి

**139.** గోదావరి నది ఏ పాయల మధ్య ప్రాంతాన్ని కోనసీమ అంటారు?
1) వశిష్ట – వైనతేయా 2) గౌతమి – భరద్వాజ
3) వైనతేయ – ఆత్రేయ 4) గౌతమి – వశిష్ట

**140.** కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని మొత్తం ఎన్ని మండలాలు సీఆర్‌డీఏ పరిధిలోకి వస్తాయి?
1) 31 2) 17 3) 29 4) 58

**141.** 2014 పునర్వ్యవస్థీకరణ చట్టంలోని ఏ సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ పది సంవత్సరాల పాటు ఉండాలి?
1) 5 2) 6 3) 7 4) 8

**142.** ఆంధ్రప్రదేశ్ తొమ్మిదో షెడ్యూల్‌లోని సంస్థల సంఖ్య ఎంత?
1) 94 2) 89 3) 140 4) 142

**143.** షేవింగ్ తర్వాత చర్మం మృదువుగా అనిపించడానికి కారణం
1) ఆల్కహాల్ 2) ఇథిలీన్ గ్లైకాల్ 3) డైఇథైల్ బెంజీన్ 4) ఫీనోల్

www.eenadupratibha.net

**144.** కిందివాటిలో దంతవైద్యంలో ఉపయోగపడేది?

1) సోడియం అమాల్గం
2) సిల్వర్ అమాల్గం
3) జింక్ అమాల్గం
4) టిన్ అమాల్గం

**145.** కిందివాటిలో 'ఇండ్‌శాన్ – 2016' సదస్సులో స్వచ్ఛ రైల్వేస్టేషన్‌గా ఎంపికైంది ఏది?

1) పుణె
2) కాన్పూర్
3) మైసూర్
4) చండీగఢ్

**146.** ప్రస్తుత రిజర్వు బ్యాంక్ గవర్నర్ ఎవరు?

1) రఘురాం రాజన్
2) ఉర్జిత్ పటేల్
3) వై.వి. రెడ్డి
4) దువ్వూరి సుబ్బారావు

**147.** దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే 'National centre for organic farming' పరిశోధన కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) గజియాబాద్
2) గోరఖ్‌పూర్
3) గుర్గావ్
4) హిస్సార్

**148.** నీతి ఆయోగ్ అందజేసే 'ఫిట్ లీడర్' అవార్డు పొందిన 'ముస్కాన్ అహిర్వాన్' ఏ రాష్ట్రానికి చెందిన బాలిక?

1) మహారాష్ట్ర
2) మధ్యప్రదేశ్
3) చత్తీస్‌గఢ్
4) ఒడిశా

**149.** 'సిటిజన్ అండ్ సొసైటీ' పుస్తక రచయిత ఎవరు?

1) హమీద్ అన్సారీ
2) ప్రణబ్ ముఖర్జీ
3) నరేంద్ర మోదీ
4) సుష్మా స్వరాజ్

**150.** 2016లో సెప్టెంబరు 5న ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని మలేరియా రహిత దేశంగా ప్రకటించింది?

1) శ్రీలంక
2) మలేషియా
3) భారతదేశం
4) థాయ్‌లాండ్

## సమాధానాలు

1-1; 2-1; 3-2; 4-1; 5-2; 6-2; 7-3; 8-4; 9-4; 10-3; 11-4; 12-4; 13-3; 14-2; 15-3; 16-2; 17-2; 18-1; 19-2; 20-2; 21-1; 22-4; 23-4; 24-2; 25-4; 26-4; 27-1; 28-1; 29-4; 30-3; 31-3; 32-3; 33-4; 34-4; 35-2; 36-2; 37-2; 38-1; 39-2; 40-4; 41-3; 42-1; 43-1; 44-2; 45-2; 46-2; 47-1; 48-1; 49-4; 50-1; 51-2; 52-1; 53-4; 54-2; 55-2; 56-1; 57-4; 58-2; 59-3; 60-3; 61-3; 62-1; 63-1; 64-4; 65-4; 66-4; 67-2; 68-2; 69-3; 70-3; 71-2; 72-3; 73-3; 74-1; 75-1; 76-2; 77-1; 78-4; 79-4; 80-3; 81-3; 82-1; 83-2; 84-1; 85-4; 86-2; 87-4; 88-3; 89-3; 90-1; 91-1; 92-2; 93-2; 94-3; 95-1; 96-1; 97-3; 98-1; 99-1; 100-1; 101-1; 102-3; 103-1; 104-1; 105-2; 106-1; 107-1; 108-2; 109-2; 110-1; 111-1; 112-1; 113-4; 114-1; 115-1; 116-1; 117-4; 118-3; 119-1; 120-2; 121-4; 122-1; 123-3; 124-1; 125-2; 126-4; 127-1; 128-1; 129-3; 130-2; 131-4; 132-4; 133-2; 134-2; 135-3; 136-1; 137-2; 138-4; 139-4; 140-4; 141-1; 142-2; 143-1; 144-2; 145-2; 146-2; 147-1; 148-2; 149-1; 150-1.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞ స్టడీ సర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది.)**

www.eenadupratibha.net